# రంగారెడ్డి జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు

## కలెక్టర్ చైర్మన్‌గా కమిటీ ఏర్పాటు





రాజేంద్రనగర్, ఏప్రిల్ 20(నగరనిజం ప్రతినిధి) :జర్నలిస్టులకు ప్రభుత్వం మంజూరు చేసే అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ప్రభుత్వం కమిటీని ప్రకటించింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చైర్మన్ గా పలువురు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను సభ్యులుగా చేరుస్తూ ఈ మేరకు కమిటీని నియమించినట్లు సమాచార శాఖ రంగారెడ్డి జిల్లా కమీషనర్ సిహెచ్ ప్రియాంక ప్రకటించారు. కమిటీకి చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సభ్యులుగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి (బ్యూరో ఇంచార్జ్ మన తెలంగాణ), ఉప్పరి శేఖర్ (స్టాఫ్ రిపోర్టర్, స్వచ్ఛ తెలంగాణ), సయ్యద్ ఇక్రముల్లా హుసేని(ఇండిపెండెంట్ జర్నలిస్ట్), అన్నవరపు శేఖర్ బాబు (బ్యూరో చీఫ్, ఆంధ్రజ్యోతి), మహమ్మద్ సిరాజ్ (సియాసత్ రిపోర్టర్), గంజి ప్రదీప్ కుమార్ (బ్యూరో చీఫ్, దిశ), చిలకమర్రి రామిరెడ్డి (ఎడిటర్, లోకల్ గైడ్), ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఎం.శ్రీనివాస్ (రిపోర్టర్ టీవీ5), యు. శివకుమార్ (ఫోటో జర్నలిస్ట్, నమస్తే తెలంగాణ), రొయ్యల రాజు (వీడియో జర్నలిస్ట్, టీవీ9) ను ప్రకటించింది. అదేవిధంగా ఈ కమిటీలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే విభాగం ప్రతినిధి, ఐ అండ్ పీఆర్ విభాగం తో పాటు జిల్లా సమాచార శాఖ విభాగం నుండి ఒకరి చొప్పున సభ్యులుగా ఉంటారని సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ సిహెచ్ ప్రియాంక ప్రకటించారు.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి-ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్



మొయినాబాద్, ఏప్రిల్ 20 (నగర నిజం): మొయినాబాద్ మండల కేంద్రంలో ఉన్నటువంటి చైతన్య డిమ్డ్ యూనివర్సిటీ 1300 మంది విద్యార్థులు చదువుతున్నారని వారిలో దాదాపు 560 మంది విద్యార్థులను ఉద్దేశపూర్వకంగా ఫెయిల్ చేసి వారి వద్ద నుంచి బ్యాక్లాగ్స్ ఫీజు వసూలు చేయాలని కుట్ర పన్నుతున్నారని అన్నారు 560 మంది విద్యార్థులను ఫెయిల్ చేసి 92% విద్యార్థులు పాసయ్యారని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా పరిగనిస్తుందని అన్నారు చేవెళ్లలో నడుస్తున్న ఎన్ఐఏటి కి అనుమతి లేదు చేవెళ్ల ఎన్ఐఏటి విద్యార్థులను తమ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులుగా చెప్పుకొని వారి వద్ద నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అన్నారు కావాలని ఉద్దేశపూర్వకంగా బ్యాక్ లాక్స్ పేరుతో పరీక్ష ఫీజులు దండుకోవాలని 560 మంది విద్యార్థులను ఫెయిల్ చేశారని అన్నారు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యు జి సి కి ( యూనివర్సిటీస్ గ్రాంట్ కమిషన్ ) ఉన్నత విద్యాశాఖకు ఫిర్యాదు చేస్తామని అన్నారు చైతన్య యూనివర్సిటీకి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులకు రివాల్యుయేషన్ సౌకర్యం కల్పించి వారు పరీక్ష రాసిన పేపర్లను విద్యార్థులకు చూపించాలని ఎస్ఎఫ్ఐ సవాలు విసురుతోందని అన్నారు విద్యార్థులకు న్యాయం చేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ముందు నిరవధిక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్కపల్లిలో బోనాల సంబరాలు



మొయినాబాద్, ఏప్రిల్ 20 (నగర నిజం): మైసమ్మ బోనాల ఉత్సవాల జాతర ఎన్నికపల్లిలో అంబరాని అంటింది మూడు రోజులుగా మండల మున్సిపల్ పరిధిలోని ఎనికె పల్లి గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పోచమ్మ మైసమ్మ బోనాల సంబరాలు భక్తులతో గ్రామం కిక్కిరిసిపోయింది వివిధ గ్రామాల నుంచి ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులు భక్తులు పోచమ్మ మైసమ్మ దేవతలను దర్శించుకున్నారు ఈ బోనాల ఉత్సవాలలో నగరానికి చెందిన జోగిని పావని పాల్గొని డప్పుల దరువులు డీజే చప్పట్లతో ముత్యాలు చేస్తూ నెత్తిపై బోనా న్ని ఊహిస్తూ అందరిని ఆకట్టుకుంది దీంతో బోనాల సంబరాలు సంబరాలు అంటాయి సోమవారము పోచమ్మకు నిర్వహించిన బోనాల ఉత్సవాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని రోడ్లన్నీ భక్తులతో నిండిపోవడంతో ప్రజలు ఎక్కడ వారి అక్కడ నిలిచిపోయారు దీంతో ఆ గ్రామం భక్త జన సందోహంతో నిండిపోయింది చెందిన మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు సరదా నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుమ్మరి రాము. నాయకులు శ్రీశైలం రవి తదితరులు బోనం ఎత్తుకున్న పావనితో పాల్గొని వారు నృత్యాలు చేశారు ఆ గ్రామం బోనాల సందడిలో గ్రామస్తులందరూ ఉత్సవాలను సంతోషంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి ఎంకేపల్లి గ్రామంలో బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు ఈ బోనాల ఉత్సవాలను అందరూ కలిసి నిర్వహించుకోవడం గ్రామానికి ఎంతో ఆనంద సాంప్రదాయమని పేర్కొన్నారు.

# సర్వే నంబర్ 371లో చెత్త డంపింగ్ నిలిపివేయాలి

**అధికారులకు పూడూరు గ్రామస్తుల విజ్ఞప్తి**

**దుర్గంధం, కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నామంటూ ఆవేదన**



మేడ్చల్, ఏప్రిల్ 20 (నగర నిజం):మేడ్చల్ సర్కిల్ పరిధి పూడూరు–కిష్టాపూర్ డివిజన్‌లోని పూడూరులో ఉన్న సర్వే నెంబర్ 371లో చెత్తను డంపింగ్ చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు, అలాగే మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్ డీఈ విజయలక్ష్మిలకు వారు వినతిపత్రాలు అందజేశారు.

### పేదలకు ఇచ్చిన భూమి.. డంపింగ్ యార్డ్‌గా మార్పు

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పూడూరు గ్రామపంచాయతీగా ఉన్న సమయం నుంచే ఇక్కడకు ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించి వేస్తున్నారని తెలిపారు. వాస్తవానికి 371 సర్వే నెంబర్‌లో 17 ఎకరాల 8 గుంటల స్థలం ఉందన్నారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు వ్యవసాయం చేసుకోవడానికి ఈ భూమిని పంపిణీ చేసి పట్టాలు అందజేశారని గుర్తు చేశారు. అయితే, నీటి వసతి లేక కొందరు రైతులు వ్యవసాయం చేయకపోవడంతో ఆ భూములు బీడుగా మారాయి. దీన్ని ఆసరాగా చేసుకున్న అప్పటి గ్రామ పంచాయతీ అధికారులు ఈ స్థలాన్ని చెత్తను డంపింగ్ చేయడానికి వినియోగించడం మొదలుపెట్టారని వారు వివరించారు.

### ప్రమాదంలో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం

గ్రామపంచాయతీ స్థాయి నుండి మేడ్చల్ మున్సిపాలిటీగా, ఆ తర్వాత జీహెచ్ఎంసీ, ఇప్పుడు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం కావడంతో సమస్య మరింత తీవ్రమైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేవలం పూడూరు మాత్రమే కాకుండా, మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మొత్తం చెత్తను పెద్దపెద్ద వాహనాల ద్వారా తీసుకొచ్చి ఇక్కడే డంపింగ్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి శాస్త్రీయ పద్ధతులు పాటించకపోవడం వల్ల చుట్టుపక్కల ప్రాంతమంతా తీవ్రమైన దుర్గంధం వెలువడుతోందన్నారు.దీని కారణంగా భూగర్భ జలాలు కలుషితం కావడంతో పాటు, తీవ్రమైన వాయు మరియు వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందని తెలిపారు. జీవవైవిధ్యం దెబ్బతింటోందని, పశువుల, ప్రజల ఆరోగ్యాలపై ఇది తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఈ డంపింగ్ యార్డ్‌కు అత్యంత సమీపంలోనే ప్రతిష్టాత్మకమైన నల్సార్ యూనివర్సిటీ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ కళాశాలలతో పాటు రైతుల వ్యవసాయ భూములు కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ డంపింగ్ నిలిపివేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కోలా వెంకటేష్, శేఖర్ రెడ్డి, తుపాకుల కృష్ణ, గ్రామస్తులు భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బసవేశ్వరుడి జయంతి వేడుకలు



మొయినాబాద్, ఏప్రిల్ 20 (నగర నిజం): బసవేశ్వరుడు కులమతాలకు అతీతంగా సమానత్వాన్ని కోరుకున్నారని ఆయన అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వీరశైవలింగాయత్1 సమాజము మండల అధ్యక్షుడు, చిలుకూరు మాజీ సర్పంచ్ పురాణం వీరభద్రస్వామి అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు బాలాజీ దేవాలయం సమీపంలో ఉన్న కాశీ విశ్వనాథస్వామి ఆలయం వద్ద బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా చిలుకూరు బాలాజీ దేవాలయం సమీపంలో ఉన్న పురాతన శివాలయంలో గత 25 ఏళ్లుగా నిత్య పూజలు చేస్తున్న శివ భక్తుడు గున్నాల అంజిరెడ్డి సన్మానించారు. దూపదీప నైవేద్యం, పూజా కైంకర్యాల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు శివపూజ, శివ స్పర్శ ఎవరైనా చేయవచ్చని.. ఈ విషయాన్ని ఆనాడే బసవేశ్వరుడు ఆచరణలో పెట్టారన్నారు. కార్యక్రమంలో వీరశైవలింగాయత్ సమాజము నాయకులు చాట్ల బిక్షపతి, సంఘమేశ్వర్, బస్వరాజ్, వజ్రలింగం, భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి

ఖమ్మం, (నగర నిజం బ్యూరో)ఏప్రిల్ 20:ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం సి.ఎం.ఆర్. టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 22న (బుధవారం)ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హ్యూమన్ రిసోర్స్ (మెల్) ఒక ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ఆర్ డిగ్రీ అర్హత గల వారు, కస్టమర్ సేల్స్ అసోసియేట్ (మేల్,ఫీమేల్) (30) ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి. అర్హత గలవారు, కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ (ఫీమేల్) ఒక ఉద్యోగానికి ఎస్.ఎస్.సి./ఇంటర్ అర్హత గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 32 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి అర్హత గల 35 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు స్టోర్ మేనేజర్ సెల్ నెంబర్ 7670901539 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# మురగన్ చికెన్ షాప్ ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం: (నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 20,ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 24 వ వార్డు చిన్న తండా నందు నూతనంగా ఏర్పాటు చేసిన మురగన్ చికెన్ సెంటర్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి నాణ్యమైన చికెన్ ప్రజలకి అందించి వ్యాపారం లో అభివృద్ధి చెందాలని కోరుకున్న 24 వ వార్డు కౌన్సిలర్ బానోత్ భాస్కర్ నాయక్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, అజ్మీరా అశోక్ నాయక్ .ఈ సందర్భంగా వారితో పాటు లక్ష్మణ్, కృష్ణ,భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్ట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**





ఖమ్మం :(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 20:పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ,మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లా అధికారులు ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపాలిటీ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమలు నీటిలో పెరుగుతాయని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకూడదని, తాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదన్నారు.ప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలనిసూచించారు. ప్రతి గ్రామంలో మే నెలలోనే ఆయిల్ బాల్స్ సరిపడా నిల్వ ఉంచాలని, మండల స్పెషల్ అధికారులు తమ పర్యటనల్లో వాటి నిల్వలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పి. హెచ్.సీ స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచాలని, దీనికి డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని, ఆ ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు, టెస్టింగ్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులు, ప్రాజెక్ట్ ప్రాంతాలను పరిశీలించి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వినియోగించాలనీ సూచించారు.గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిల్లర్లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని స్వీకరించే విధంగా చూడాలని, కొనుగోళ్లలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో వడదెబ్బతో ఇద్దరు యువతులు అస్వస్థత ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది



మేడ్చల్, ఏప్రిల్ 20 (నగర నిజం)వేసవి భానుడి ప్రతాపానికి మేడ్చల్ మండలంలో వడదెబ్బ ఘటన చోటుచేసుకుంది. కండ్లకోయ పరిధిలో ఎండ తీవ్రతకు ఇద్దరు యువతులు తీవ్ర అస్వస్థతకు గురవ్వగా, 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి వారి ప్రాణాలు కాపాడారు.

### విధులు నిర్వహిస్తుండగానే కుప్పకూలిన యువతులు

కండ్లకోయ సమీపంలోని స్విగ్గీ రిలయన్స్ మార్ట్‌లో సృజన (22), ప్రవళిక (23) అనే యువతులు విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం ఎండ వేడిమి తట్టుకోలేక వారు ఒక్కసారిగా స్పృహతప్పి కుప్పకూలిపోయారు. సహచర సిబ్బంది వెంటనే ఆందోళనకు గురై, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని చూసి తక్షణమే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

### సమయస్ఫూర్తి చాటిన 108 బృందం

సమాచారం అందిన వెంటనే గుండ్లపోచంపల్లి అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ చిమ్మని నరేష్, పైలట్ మోహన్ రెడ్డి లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన ఈఎంటీ నరేష్, అంబులెన్స్‌లోనే యువతులకు అత్యవసర ప్రాథమిక చికిత్స అందించారు. వారి పరిస్థితిని కొంత చక్కదిద్దిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం సమీపంలోని సీఎంఆర్ ఆసుపత్రికి తరలించారు.

### నిలకడగా ఉన్న ఆరోగ్య పరిస్థితి

సకాలంలో వైద్యం అందడంతో యువతులకు ప్రాణాపాయం తప్పిందని, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు ధృవీకరించారు. ఆపత్కాలంలో దేవుడిలా వచ్చి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది నరేష్ మరియు మోహన్ రెడ్డిలను మార్ట్ సిబ్బందితో పాటు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.సూచన:-ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగినన్ని నీరు తాగుతూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఎండ తీవ్రత నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**





రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 20 ( నగరనిజం ) : ప్రస్తుతం వేసవి కాలం అయినందున జిల్లాలో ఎండ తీవ్రత ఉన్నందువలన తగు జాగ్రతలు తీసుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారము జిల్లా అధికారులతో వేసవి తీవ్రత (హీట్‌వేవ్) నేపథ్యంలో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రత (హీట్‌వేవ్) దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసర పరిస్థితులు లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. బయటకు వెళ్లే సందర్భంలో తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. హీట్‌వేవ్ ప్రభావం వల్ల అలసట, తలనొప్పి, వాంతులు, చెమటలు ఎక్కువగా పట్టటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. కూలీలు, కార్మికులు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లోనే పనులు నిర్వహించుకోవాలని, సంబంధిత అధికారి తగిన చర్యలు తీసుకోవాలని, బస్టాండ్, రైల్వే స్టేషన్ ల దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేయాలనీ, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో షెడ్డు, తాగునీరు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలనీ సంబంధిత అధికారికి సూచించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలో హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ హాస్పటలలో డాక్టర్లు సిబ్బంది మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు వేసవి కాలమైనందున అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, వీఆర్వో సంగీత, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పోస్టర్ ఆవిష్కరణ

**మే 12న జరిగే తెలంగాణ జన సమితి నాలుగో ప్లీనరిని జయప్రదం చేయండి**




ఖమ్మం:(నగర నిజం బ్యూరో) ఏప్రిల్ 20,నేలకొండపల్లి మండలంలో హైదరాబాద్ లో జల విహార్లో జరిగే తెలంగాణ జన సమితి పార్టీ నాలుగో ప్లీనర్ ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలేరు నియోజకవర్గ ఇంచార్జి గోపగాని శంకర్రావు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసు ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా గోపగాని శంకర్రావు మాట్లాడుతూ, తెలంగాణ జన సమితి పార్టీ నిర్మాణం కోసం అనేక ఒడిదోడుకులు ఎదురోడ్డి కోదండరాం నేతృత్వంలో పార్టీ నిలబడి అనేక ప్రజా సమస్యల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ జన సమితి మే 12 తేదీన జల విహార్ లో జరగనున్న కార్యక్రమానికి కార్యకర్తలు ఉత్సవంగా పనిచేసే విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, పగిరి దనమూర్తి, కస్తూరి మలుసూరు, గుగులోతు ఆంజనేయులు, సురగాని యాకయ్య, అమ్మటి వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలి అసెంబ్లీకి హాజరవాలి: కాంగ్రెస్ డిమాండ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (నగరనిజం ప్రతినిధి): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరు కాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రజల సమస్యలను చర్చించాల్సిన అసెంబ్లీకి దూరంగా ఉంటూ కేవలం బహిరంగ సభలకే పరిమితమవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ మాట్లాడుతూ, ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరవడం రాజ్యాంగబద్ధ బాధ్యత అని తెలిపారు. రైతుల సమస్యలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా బయట విమర్శలు చేయడం సరైంది కాదన్నారు.అసెంబ్లీలో వాస్తవాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే అసెంబ్లీకి హాజరై ప్రజల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించకపోతే ప్రజల తీర్పును అవమానించినట్టే అవుతుందని హెచ్చరిస్తూ, తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, తగిన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

# న్యూరో చికిత్సలకు కొత్త అడుగు బి.ఎన్ రెడ్డి నగర్‌లో రీ లైఫ్ సెంటర్ ప్రారంభం



ఎల్బీనగర్, ఏప్రిల్ 20 (నగర నిజం): నగరంలోని బి.ఎన్ రెడ్డి నగర్ శ్రీపురం కాలనీలో "రీ లైఫ్ న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్" ప్రారంభమై స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధమైంది. ఈ కేంద్రాన్ని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, న్యూరో సంబంధిత వ్యాధుల చికిత్సలో రిహాబిలిటేషన్ సేవలు కీలకమని పేర్కొన్నారు. ఇటువంటి ఆధునిక వైద్య కేంద్రాలు ప్రజలకు దగ్గరగా అందుబాటులో ఉండటం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్స్ దొండేటి పార్థ రెడ్డి, మంచిరెడ్డి తరుణ్ రెడ్డి మాట్లాడుతూ, నిపుణులైన వైద్య బృందం మరియు ఆధునిక సదుపాయాలతో రోగులకు సమగ్ర సేవలు అందిస్తామని తెలిపారు. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ వంటి ప్రత్యేక విభాగాలతో పాటు 24 గంటల అత్యవసర సేవలు కూడా అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం



# ఎల్లంపేట 4వ వార్డులో పటిష్టమైన నిఘా





**రక్షణ కవచంగా సీసీ కెమెరాలు**

**అట్టహాసంగా ప్రారంభించిన పోలీస్ అధికారులు.. ఇచ్చిన హామీని నెరవేర్చిన కౌన్సిలర్**

మేడ్చల్ ఏప్రిల్ 20 (నగర నిజం)ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నిఘా వ్యవస్థ మరింత పటిష్టమైంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వార్డు కౌన్సిలర్ శాంతి రాజు నాయక్ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, మేడ్చల్ సీఐ అద్దాని సత్యనారాయణ, స్థానిక ఎస్ఐలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రజల భద్రతే ధ్యేయంగా చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం స్థానికుల్లో కొండంత భరోసాను నింపింది. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థ పనితీరును పోలీసులు స్వయంగా పర్యవేక్షించి, దాని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**భద్రతపై అవగాహన.. పోలీసు అధికారుల కీలక సూచనలు**

కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు స్థానికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు కీలక సామాజిక, భద్రతా అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అపరిచిత వ్యక్తుల పట్ల కాలనీవాసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వార్డులో సీసీ కెమెరాల నిరంతర నిఘా వల్ల దొంగతనాలకు, అసాంఘిక శక్తులకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేశారు. ఏదైనా నేరం జరిగిన వెంటనే నేరస్థులను పట్టుకోవడానికి ఈ సాంకేతికత పోలీసులకు బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందని వివరించారు. అలాగే, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. యువత పెడదోవ పట్టకుండా అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు.

గ్రామంలో ఎలాంటి చిన్న సమస్య ఉన్నా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

**నేర రహిత సమాజమే మా లక్ష్యం: మేడ్చల్ ఏసీపీ, శంకర్ రెడ్డి**

నేరాల నియంత్రణ, దర్యాప్తులో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి అన్నారు. ఎల్లంపేట 4వ వార్డులో పకడ్బందీగా ఈ నిఘా నేత్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. గ్రామంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే, పూర్తి సహకారం అందించడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు: మేడ్చల్ సీఐ, అద్దాని సత్యనారాయణ**

పోలీసుల ఆధునిక సాంకేతికతకు ప్రజల అప్రమత్తత తోడైతే నేరాలను సులభంగా నివారించవచ్చని మేడ్చల్ సీఐ అద్దాని సత్యనారాయణ పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ప్రతి క్షణం నిఘా ఉంచుతాయని, కాబట్టి ఎవరైనా నేరాలకు పాల్పడితే చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులతో కలిసి నడవాలని కోరారు.

**ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: 4వ వార్డు కౌన్సిలర్, శాంతి రాజు నాయక్**

ఎన్నికల ప్రచార సమయంలో వార్డు ప్రజలకు రక్షణ పరంగా ఇచ్చిన ప్రధాన హామీని ఈరోజు నెరవేర్చడం ఎంతో సంతోషంగా ఉందని 4వ వార్డు కౌన్సిలర్ శాంతి రాజు నాయక్ హర్షం వ్యక్తం చేశారు. వార్డును సురక్షితమైన, ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. పోలీసు అధికారుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని, ఈ సీసీ కెమెరాల ఏర్పాటుతో కాలనీలో దొంగతనాలు, అల్లర్లకు పూర్తిగా చెక్ పడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.





# మేడ్చల్ బస్ డిపోనా? మురుగు కాలువనా?

**డిపో ఆవరణలో ఏరులై పారుతున్న డ్రైనేజీ నీరు**

**దుర్గంధం, బురదలోనే ప్రయాణికుల అవస్థలు**

**అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టిన మాజీ కౌన్సిలర్ భర్త నాగరాజు**



**మేడ్చల్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఏరులై పారుతున్న మురుగునీరు**



**44వ జాతీయ రహదారిపై ఏరులై పారుతున్న మురుగునీరు**

మేడ్చల్, ఏప్రిల్ 20 (నగర నిజం):ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా తయారైంది. జీహెచ్ఎంసీ మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపో ఆవరణ ప్రస్తుతం మురుగు కాల్వను తలపిస్తోంది. అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**ఆవరణంతా కంపు..**

బస్ డిపో ఆవరణలో డ్రైనేజీ పైపులు పగిలిపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. డిపో లోపల, ప్రధాన ప్రవేశ మార్గాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. దీంతో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారడమే కాకుండా, విపరీతమైన దుర్వాసన వెదజల్లుతోంది. బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ముక్కు మూసుకొని గడపాల్సిన దుస్థితి నెలకొంది.

**మురుగులోనే నడక.. రోగాల భయం..**

ప్రతిరోజూ వందలాది సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ డిపోలో కనీసం నడవడానికి కూడా పొడి నేల లేకపోవడం గమనార్హం. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు ఆ మురుగునీటిలోనే నడుస్తూ బస్సుల దగ్గరకు వెళ్లాల్సి వస్తోంది. ఇది ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తోందని, ఈ అపరిశుభ్ర వాతావరణం వల్ల డెంగ్యూ, మలేరియా లాంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై మండిపాటు..**

బస్ డిపోలో నెలకొన్న ఈ ఘోరమైన పరిస్థితిపై స్థానిక మాజీ కౌన్సిలర్ నడికొప్పు ఉమా భర్త నడికొప్పు నాగరాజు తీవ్రంగా స్పందించారు. ఆయన స్వయంగా డిపో పరిసరాల్లో పర్యటించి, అక్కడి దుస్థితిని వీడియోలు, ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో పంచుకున్నారు. తక్షణమే జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, ఈ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. మేడ్చల్ లాంటి కీలకమైన ప్రాంతంలో ఉన్న బస్ డిపో ఇలా అధ్వాన్నంగా మారడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొద్దునిద్ర వీడి, పగిలిన డ్రైనేజీ పైపులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుపై నిలిచిన మురుగునీటిని తొలగించి డిపో ఆవరణను శుభ్రపరచాలని ఆయన కోరారు.



**సోషల్ మీడియా వేదికగా సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరుతున్న మాజీ కౌన్సిలర్ భర్త నడికొప్పు నాగరాజు**

# మల్లాపూర్ నూతన తహసిల్దారుగా కే .రామచందర్



**మల్లాపూర్ ఏప్రిల్ 20(నగర నిజం) జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల నూతన తాసిల్దారుగా కే .రామచందర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ములుగు జిల్లా నుండి డిప్యూటీ తాసిల్దారుగా పదోన్నతి పొందిన ఆయన మల్లాపూర్ తాసిల్దార్ గా పూర్తి బాధ్యతను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు , రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.**

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా 79 రెసిడెన్షియల్ పాఠశాలలను

## తనిఖీలు చేపట్టిన అన్ని విభాగాల జిల్లా అధికారులు







వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 20 ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలతో రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి వంట గదులను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు,విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించడం, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడమే ప్రభుత్వ ప్రాధాన్యత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం వనపర్తి జిల్లాలోని అన్ని విభాగాల జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు జిల్లాలో ఉన్న 79 రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా అధికారులు పాఠశాలల వంటగదుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి, శుభ్రత చర్యలను సమీక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ అమలు, వంటగది పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచించారు బుద్ధారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గోపాల్‌పేట్ మండలం బుద్ధారం గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. పాఠశాలలోని వంటగది, మెస్ మరియు పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల నుంచి ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఉద్యమ జ్యోతి -ప్రజాసేవకు ప్రతీక: అంగరంగ వైభవంగా జాలిగం రాకేష్ జన్మదిన వేడుకలు





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 20 (నగరనిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తనలో మోసుకెళ్తూ ప్రజాసేవను జీవిత లక్ష్యంగా చేసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్ జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు కేవలం జన్మదిన కార్యక్రమంగా కాకుండా, ఆయన ప్రజా సేవా ప్రయాణానికి ప్రతిబింబంగా, అభిమానుల ఆప్యాయతకు నిదర్శనంగా నిలిచాయి. ఉదయం నుంచే నాయకుడి నివాసం, పార్టీ కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పూలగుచ్ఛాలు, పూలమాలలతో నాయకుడిని సన్మానిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కటింగ్ కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో సాగగా, "జై తెలంగాణ", "జాలిగం రాకేష్ జిందాబాద్" నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

**ఉద్యమ కాలం నుంచి ప్రజల మధ్యే...**

పలువురు నాయకులు మాట్లాడుతూ, జాలిగం రాకేష్ తెలంగాణ ఉద్యమ కాలం నుంచే ప్రజల కోసం పోరాడిన అంకితభావ నాయకుడని కొనియాడారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, యువతను ఉద్యమ దిశగా నడిపించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆ కాలంలో ఎదురైన ఎన్నో కష్టాలు, ఇబ్బందులను లెక్కచేయకుండా తెలంగాణ కోసం నిరంతరం కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**అభివృద్ధి దిశగా అడుగులు...**

రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం కూడా ఆయన ప్రజా సేవను కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ఆయన ముందుండే నాయకుడని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి ప్రజల మన్ననలు పొందిందన్నారు.

**యువతకు మార్గదర్శి...ప్రత్యేకంగా యువత**

నిరుద్యోగులు, కార్మికుల సమస్యలపై ఆయన ఎప్పుడూ స్పందిస్తూ, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటారని చెప్పారు. విద్యార్థులకు సహాయం, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం, అవసరమైన మార్గదర్శకత్వం ఇవ్వడం వంటి కార్యక్రమాలు ఆయనను యువతకు మరింత దగ్గర చేశాయని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమాల్లో ముందుండే నాయకుడు...**

సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొంటూ పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆహార పంపిణీ, ఔషధాల పంపిణీ, అవసరమైన సహాయం అందించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలు వేడుకలకు మరింత ప్రత్యేకతను చేకూర్చాయి. పేదలకు అన్నదానం, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

**కార్యకర్తలకు అండగా...**

పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా ఆయన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని నాయకులు అభిప్రాయపడ్డారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, అంకితభావం ఆయనను నిజమైన ప్రజానాయకుడిగా నిలబెట్టిందన్నారు.

**"ప్రజల ఆశీస్సులే నా బలం" -- జాలిగం రాకేష్**

ఈ సందర్భంగా మాట్లాడిన జాలిగం రాకేష్, తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి వచ్చానని, భవిష్యత్తులో మరింతగా ప్రజలకు సేవ చేయడానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువజన సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. మొత్తం మీద ఈ జన్మదిన వేడుకలు నాయకుడిపై ఉన్న అభిమానాన్ని, ఆయన ప్రజా సేవా పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబించాయి.



# బడి ఈడు పిల్లల చేరిక కోసం తూప్రాన్‌లో పడిబాట కార్యక్రమం



మెదక్ బ్యూరో, 21 ఏప్రిల్ (నగర నిజం) : తూప్రాన్ పట్టణంలోని మూడవ వార్డులో బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రత్యేకంగా పడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఎస్ తూప్రాన్ ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి చేపట్టారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, తమ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ఎల్కేజీ, యూకేజీ ప్రారంభించినట్లు తెలిపారు. మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే 1 నుండి 5వ తరగతి విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు అనవసరంగా డబ్బులు ఖర్చు చేయకుండా, ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఆధారిత కంప్యూటర్ శిక్షణ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్‌తో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావా, ప్రతి రోజు అల్పాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని తరగతుల విద్యార్థులకు ఫర్నిచర్, ఫ్యాన్లు వంటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలు, తల్లిదండ్రులదేనని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతోందని వివరించారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, దుర్గా, శ్రీవాణి, అరుణ, తిరుమల, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.



**మల్లాపూర్ మండల నూతన తహసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన కే. రామచందర్ ను శాలువాతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోటగిరి ఆనంద్ గౌడ్**

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యం... చైతన్యపురిలో ఫాగ్గింగ్ కార్యక్రమం







ద

ఎల్బీనగర్, ఏప్రిల్ 20 (నగర నిజం): ప్రాంతీయ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం చైతన్యపురి డివిజన్‌లో ఫాగ్గింగ్ కార్యక్రమం నిర్వహించారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు బీఆర్ఎస్ నాయకులు ముందుకు వచ్చి చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి తన సొంత నిధులతో మున్సిపల్ కాలనీ, న్యూ దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి కాలనీలలో ఫాగ్గింగ్ చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న నేపథ్యంలో తామే ముందుకు వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాలనీ అధ్యక్షుడు శ్రీహరి, బీఆర్ఎస్ నాయకులు నరేష్, ప్రమోద్, పులి కిరణ్, నవీన్, శ్రీధర్, అఖిల్, చింటు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారి డిసిఆర్బి డి.ఎస్.పి ఏ బాలాజీ నాయక్







వనపర్తి ఏప్రిల్ -20:ప్రతి సోమవారం నాడు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ ఏ, బాలాజీ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు సోమవారం నాడు ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదుల్లో 02- భార్యభర్తల పిర్యాదులు05- భూతగాదాల ఫిర్యాదులు05 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ నామినేషన్ దాఖలు చేసిన మారగాని లావణ్య మల్లేశం గౌడ్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,20,(నగర నిజం): మున్సిపాలిటీ కో-ఆప్షన్ పదవికి ప్రజ్ఞాపూర్ చెందిన 5వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ మహిళ నాయకురాలు మారగాని లావణ్య మల్లేశం గౌడ్ తన నామినేషన్‌ను సోమవారం రోజు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా, అది తన వ్యక్తిగత సమస్యగా భావించి పరిష్కరించే వరకు నిరంతరం కృషి చేసేవారని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఆమెకు కో-ఆప్షన్ పదవి దక్కడం వల్ల మున్సిపాలిటీకి మరింత మేలు జరుగుతుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. 5వ వార్డు ప్రజలు ఈసారి కో-ఆప్షన్ అవకాశం దక్కాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. ఆమెకు పదవి లభిస్తే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కి తోడ్పాటు జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## వనస్థలిపురంలో సేవా స్ఫూర్తి పరిమళం
## కొడుకు జ్ఞాపకార్థం అన్నదానం, మజ్జిగ పంపిణీ






ఎల్బీనగర్, ఏప్రిల్ 20 (నగర నిజం): వనస్థలిపురంలో సేవా కార్యక్రమాల ద్వారా మానవత్వం మళ్లీ వెలుగొందింది. రైతు బజార్ సమీపంలో మహాత్మా బసవేశ్వర స్వామి జయంతి వేడుకలు భక్తి, శ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, సమాజానికి సేవా సందేశాన్ని చాటిచెప్పారు. జయంతి సందర్భంగా ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని బసవేశ్వర స్వామిని స్మరించుకున్నారు. భజనలు, పూజలు, ధార్మిక కార్యక్రమాలతో ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా "కనకంటి రమేశ్ -- రాజేశ్వరి" దంపతులు తమ కుమారుడు "అభిలాష్ జ్ఞాపకార్థం" ప్రత్యేకంగా చల్లటి మజ్జిగ పంపిణీ చేయడం అందరినీ భావోద్వేగానికి గురిచేసింది. తీవ్ర వేసవి వేడిలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా వారు చేసిన ఈ సేవా కార్యక్రమం ప్రశంసలు అందుకుంది. తమ కుమారుని జ్ఞాపకాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిలబెట్టడం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. స్థానిక ప్రజలు, బసవన్న అనుచరులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు. సేవా భావంతో నిర్వహించిన ఈ వేడుకలు వనస్థలిపురంలో ఐక్యత, మానవతా విలువలను మరింత బలపరిచాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, మహాత్మా బసవేశ్వర స్వామి బోధనలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులను అభినందించారు.

# బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ





ఎల్బీనగర్, ఏప్రిల్ 20 (నగర నిజం) ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం రైతు బజార్ వద్ద శ్రీ జగజ్యోతి బసవేశ్వర గారి 873వ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ వీరశైవ లింగాయత సంఘ సభ్యులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, శ్రీ జగజ్యోతి బసవేశ్వర సమాజంలో సమానత్వం, నీతి, సేవా భావాలను ప్రచారం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కుల వివక్ష లేకుండా సమానత్వంతో, ఐక్యతతో జీవించాలని బసవేశ్వరుడు సూచించిన మార్గాన్ని మనందరం అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దీపావళి శ్రవణ్ కుమార్, సీమ సోమనాథ్, కాటం క్రాంతి గౌడ్, దామోదర్ గౌడ్, సీమ చంద్రశేఖర్, అరుణ్, ప్రభాకర్, దీపావళి సందీప్, దీపావళి శ్రీకాంత్, సాయి చరణ్, మహేశ్వర్, అభినవ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లు, డిలిమిటేషన్‌పై విమర్శలు
## ప్రభుత్వ వైఖరిపై తీవ్ర వ్యతిరేకత



**టి.రేవతి గౌడ్**

**టీపీసీసీ టాడీ టాపర్ రాష్ట్ర వైస్ చైర్మన్ టీపీసీసీ ఎన్నికల సంఘం సభ్యుడు.**

ఎల్బీనగర్, ఏప్రిల్ 20 (నగర నిజం): మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటూ కేంద్రం తీసుకొస్తున్న బిల్లుల నేపథ్యంలో, ఓబీసీలకు రావాల్సిన హక్కులు కోల్పోయే పరిస్థితి నెలకొంటోందని పలువురు నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లుల రూపకల్పనలో పారదర్శకత లేకుండా, రాత్రికి రాత్రే నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ, మహిళా రిజర్వేషన్ అవసరాన్ని ఎత్తిచూపినప్పటికీ, సామాజిక న్యాయం దృష్ట్యా అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఓబీసీలకు ప్రత్యేకంగా సబ్‌కోటా లేకపోతే, వారి హక్కులు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ఇక డిలిమిటేషన్ బిల్లు విషయంలో కూడా ఆయన సందేహాలు వ్యక్తం చేస్తూ, జనాభా ఆధారంగా సీట్ల పునర్విభజన జరిగితే కొన్ని రాష్ట్రాలు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా సమాన అభివృద్ధి, సమాన ప్రాతినిధ్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రేవతి గౌడ్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ పేరుతో ఓబీసీ మహిళలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. 33 శాతం రిజర్వేషన్‌లో ఓబీసీలకు సరైన వాటా కేటాయించకుండా బిల్లును తీసుకురావడం అసమానతలకు దారితీస్తుందని పేర్కొన్నారు. "ఒకవైపు మహిళలకు న్యాయం చేస్తున్నట్టు చెబుతూనే, మరోవైపు ఓబీసీల హక్కులను కుదించే ప్రయత్నం జరుగుతోంది. బిల్లులు రాత్రికి రాత్రే తయారు చేసి, ఆమోదం పొందకపోతే ప్రతిపక్షాలపై నెట్టే రాజకీయ ధోరణి ప్రజలకు అర్థమవుతోంది. ఈ విధానం చూస్తే చాణక్యుడే ఆశ్చర్యపోయే పరిస్థితి," అని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లులపై పునర్విమర్శ జరపాలని, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, సమానత్వం అత్యవసరమని పేర్కొంటూ ప్రభుత్వ వైఖరిపై వ్యతిరేకత వ్యక్తం చేశారు.

## మనసురాబాద్‌లోని సాక్షి బిర్యాని హౌస్‌లో
## రుచికరమైన చికెన్ బిర్యాని లభ్యం






మనసురాబాద్/నగర నిజం : ఎల్బీనగర్ కామినేని చౌరస్తా నుండి మనసురాబాద్ వెళ్లే దారిలో తిరుమల బార్, హెచ్పి పెట్రోల్ బంక్ ఎదురుగా ప్రొప్రైటర్ రాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన సాక్షి బిర్యానీ హౌస్ లో రుచికరమైన చికెన్ బిర్యాని లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రాజు మాట్లాడుతూ మావద్ద సుచి శుభ్రతతో అందుబాటు ధరల్లో సరికొత్త రుచితో చికెన్ బిర్యాని లభిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ సింగల్, ఫుల్, ఫ్యామిలీ ప్యాక్ లభిస్తున్నాయని అన్నారు. గత 11 సంవత్సరాల నుండి తమకు బిర్యానీ చేయడంలో అనుభవం ఉందని అన్నారు. వివిధ దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వస్తారని అన్నారు. మా దగ్గరికి ఒకసారి వస్తే మా బిర్యాని రుచికి మళ్లీ మళ్లీ వస్తారని అన్నారు. పెద్ద పెద్ద రెస్టారెంట్లో లభించే బిర్యాని మాదిరిగా ఉంటుందని అన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మా బిర్యాని హౌస్ ఓపెన్ ఉంటుందని దాదాపుగా మూడు, నాలుగు హండీలు సేల్ అవుతాయని దాన్ని బట్టి చూడండి మాకు ఎంత ప్రజా విశేష ఆదరణ ఉందని కావున ఒక్కసారి ఇక్కడ విచ్చేయండి మా బిర్యాని రుచిని ఆస్వాదించండి. తప్పకుండా మీరు మరొకసారి వస్తారు అది మా గ్యారెంటీ, క్యాటరింగ్ కూడా మేము చేస్తామని, రాపిడులో కూడా మా బిర్యాని ఆర్డర్ చేసుకోవచ్చని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 8652074900 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఇక్కడ బిరియాని చాలా టేస్టీగా ఉంటుందని ఒక్కసారి ఇక్కడ బిర్యాని రుచి చూస్తే మళ్ళీ మళ్ళీ వస్తారని అక్కడికి రెగ్యులర్గా వస్తున్న కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.




# టీచర్స్ కాలనీలో లిటిల్ విల్లే స్కూల్ ప్రారంభం



ఎల్బీనగర్, ఏప్రిల్ 20 (నగర నిజం) బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్మితమైన లిటిల్ విల్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, లింగోజిగూడ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, కామినేని హాస్పిటల్స్ సూపరింటెండెంట్ అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో మంచి విద్యాసంస్థ ప్రారంభం కావడం ఆనందదాయకమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకొచ్చేలా చదువులో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, స్కూల్ యాజమాన్యం సభ్యులు సౌమ్య రెడ్డి, శ్రావణి, రేఖ, శ్వేత, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కిషోర్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

21 మంగళవారం,ఏప్రిల్,2026

# నాగోల్ చౌరస్తాలో ఉచిత మజ్జిగ, మంచినీరు పంపిణీ



నాగోల్ /నగర నిజం :చెరుకు శంకరయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు చెరుకు విట్టలయ్య గౌడ్, చెరుకు జంగయ్య గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే ఉచిత మజ్జిగ, మంచినీరు పంపిణీ కార్యక్రమం ఈ వేసవి కాలంలో కూడా ఘనంగా ప్రారంభమైంది. గత పదిహేను సంవత్సరాలుగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ చెరుకు ప్రవీణ్ కుమార్ గౌడ్ తెలిపారు. వేసవి తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో ప్రజలకు తాగునీరు, మజ్జిగ అందించడం మా సామాజిక బాధ్యతగా భావిస్తున్నాం. ముందుముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాం అని ఆయన పేర్కొన్నారు. అనంతరం బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీతా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో ఇలాంటి సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, ట్రస్ట్ చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. తదనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెరుకు చిరంజీవి గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలని కొనసాగిస్తున్న ప్రవీణ్ కుమార్ గౌడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె సీతారాములు గౌడ్, ఇందిరల రమేష్ గౌడ్, చెరుకు శ్రీనివాస్ గౌడ్, చెరుకు సురేష్ గౌడ్, బద్దం రామ్ గౌడ్, చెరుకు శివ కుమార్ గౌడ్, పల్లె నర్సింహ గౌడ్, కొత్త నవీన్ గౌడ్, చెరుకు శ్రీనివాస్ గౌడ్,కందికంటి ఎటేష్ గౌడ్, కండికంటి శ్రీనివాస్ గౌడ్, చెరుకు మధు గౌడ్, చెరుకు శ్రీధర్ గౌడ్, బద్దం రాజేంద్ర ప్రసాద్ గౌడ్, కందికంటి కుమార్ గౌడ్, చెర్కు ప్రవీణ్ కుమార్ గౌడ్ , ముల శేఖర్ గౌడ్, ఇందిరల ప్రవీణ్ గౌడ్, పల్లె నవీన్ గౌడ్, మోడెం మహేష్ గౌడ్, చెరుకు శ్రీనాథ్ గౌడ్, చెరుకు విశ్వంత్ గౌడ్, చెరుకు నవనీత్ గౌడ్,చెరుకు హేమకేశ్ గౌడ్, చెరుకు హార్ధ్విక గౌడ్ పాల్గొన్నారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, వేసవిలో ఇలాంటి సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# స్కాలర్స్ జూనియర్ కాలేజీ విద్యార్థులను సన్మానిచ్చిన ఎక్సైజ్ (అబ్కారీ), పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి, ఏప్రిల్, 20 : ( నగర నిజం) ఇటీవల విడుదల అయినా ఐ పి ఈ 2026 ఇంటర్ ప్రత్తమ ద్వితీయ సంవత్సరం పాలితలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన వనపర్తి లోని స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర టూరిజం సాంస్కృతి మంత్రి శాలువాలు కప్పి సన్మానిచ్చారు.జరగబోయే మెడికల్ ఇంజనిర్నిగ్ అగ్రికల్చర్ మొదలైన ప్రవేశ పరీక్షలు శ్రదగా చదివి మంచి ర్యాంక్ లు సాధించి తల్లిదండ్రులకు గురువులకు సొంత ఊరికి మంచి పేరు తీసుకరావాలని చెప్పారు. ఈ సందర్భంగా స్కాలర్స్ కళాశాల ఆవరణలో ఈ క్రింది విద్యార్థులను అభినందించడం జరిగింది.ద్వితీయ సంవత్సరం, బై పి సి, బి మహాలక్ష్మి, 993, అలీషా షాజీ 992, సుస్మిత, 991, భాందవి, 990,.. ఎం పి సి లో కే నర్మదా, 992, కే శిరీష 991, .. ప్రర్ధమ సంవత్సరం, బై పి సి డి, పల్లవి 437, నిమ్రా అప్పుసిన్ - 437, బి అక్షయలక్ష్మి - 436, భవ్య శ్రీ - 434, కే. యామిని -434, సాత్విక, -434, కే రాజేష్ - 434, ఎం పి సి.. ఏ బన్నీ -463, జీ హర్షిత -462, శ్రీవర్షిణి -462, దివ్యశ్రీ 460, సి ఇ సి, ముస్కాన్ - 406 ఈ సన్మాన కార్యక్రమం లో డైరెక్టర్లు పి. జగదిశ్వర్,డా. వరప్రసాద్, డా, నాగేశ్వర్ రెడ్డి, డా యల్



సత్యనారాయణ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీధర్, బి మధుసూదన్ గుప్తా జిల్లా గ్రంధాలయం చైర్మన్ గోవర్ధన్ సాగర్ కొల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రహీమ్ పాషా పాల్గొన్నారు.




# ఎల్బీనగర్ చిత్రలే అవుట్‌లో కనుల పండుగగా హిందూ సమ్మేళన కార్యక్రమం



ఎల్బీనగర్/నగర నిజం :ఎల్బీనగర్ చిత్రలే అవుట్ లో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో చిత్రలేఅవుట్ కాలనీ వేదికగా హిందూ సమ్మేళనం ఆదివారం నాడు ఎంతో కనుల పండుగగా జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ అంబాత్రేక్షత్ర శక్తిపీతం బిజ్వార్ ఉట్కూర్ మండలం శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ, మెంబెర్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ విజయభారతి, జాగృతి తెలుగు జాతీయ వార్త పత్రిక డిజిటల్ ఎడిటర్ గుళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ ప్రధాన వక్తగా వ్యవహరించారు. సభాధ్యక్షులుగా అడిషనల్ ఎస్పీ రిటైర్డ్ ఆర్. రవీందర్ రెడ్డి వ్యవహరించారు. అనంతరం శ్రీ శ్రీ అంబాత్రేక్షత్ర శక్తిపీతం బిజ్వార్ ఉట్కూర్ మండలం శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ హిందూ గొప్పతనాన్ని గురించి ప్రసంగించారు. హిందూ సమ్మేళనంతో హిందువుల ఐక్యత పెరుగుతుందని అన్నారు. తదనంతరం ఆధ్యాత్మిక ప్రసంగాలు, సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పేరాల శేఖర్ జి మాట్లాడుతూ ఈ సమ్మేళన కార్యక్రమంలో ఇంత పెద్ద ఎత్తున కాలనీవాసులు హిందూ సోదరులు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. హిందువులపై రోజురోజుకీ జరుగుతున్న దాడులకు, విదేశీ మతాల ఆగడాలకు స్వస్తిపలకాలి అంటే ఇలాంటి హిందూ సమ్మేళన కార్యక్రమాలు దేశంలోని ప్రతి గ్రామాల్లో, గల్లీల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ట ఉపేందర్ రెడ్డి, రాధా ధీరజ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పిల్లలమర్రి నరేందర్, మురళి మనోహర్, కొట్టం వెంకటేష్ యాదవ్, కాలనీవాసులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# వనపర్తి జిల్లాలో శుభం రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభం

## చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అక్కల మధుసూదన్ గౌడ్

## శుభం గ్రూప్ చైర్మన్, డైరెక్టర్ భరత్ కుమార్

వనపర్తి, ఏప్రిల్, 20 : ( నగర నిజం) వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట లో గొప్పగా శుభం రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అక్కల మధుసూదన్ గౌడ్, శుభం గ్రూప్ చైర్మన్ భరత్ కుమార్, వీరిద్దరూ మాట్లాడుతూ అడ్డాకుల హైవేకు దగ్గర్లో 14 ఎకరాల డిటిసిపి లేఅవుట్ వెంచర్ అందుబాటులో ఉంది. అదేవిధంగా వనపర్తి పట్టణ కేంద్రంలో మెట్టుపల్లి దగ్గర 10 ఎకరాల డి టి సి పి లే అవుట్ రేరా అప్రూవల్ తో వెంచర్ అద్భుతంగా ఉంది అని అతి తక్కువ ధరలో మధ్యతరగతి కుటుంబాలు కూడా అందుబాటులో ఉంచామన్నారు.వనపర్తి జిల్లాలో ప్రతి మార్కెటింగ్ వ్యాపారులకు ఇదే మా ఆహ్వానంగా భావించి శుభం ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మేము అందరికీ స్వాగతం పలుకుతున్నాం.రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ అనే వృత్తిలో వేల మందికి ఉపాధి కల్పించాలి అనేది శుభం గ్రూపు ముఖ్య లక్ష్యంమని సంస్థ చైర్మన్ ఈ సందర్భంగా తెలియజేశారు.



